కౌటాల: పులి సంచారంపై వివరాలు వెల్లడిస్తున్న అటవీ శాఖ ఎఫ్‌బీవో ప్రభాకర్

పులి సంచారంపై పుకార్లు..

కౌటాల, జనవరి 4 : మండలంలోని చీపురుదుబ్బ గ్రామ శివారులో గురువారం ఉదయం పెద్దపులి సంచరిస్తున్నట్లు గ్రామశివారులోని రైతులు, కూలీలు ప్రచారం చేశారు. ఉద యం పత్తి తీయడానికి వెళ్లినప్పుడు పులి కనిపించిందని వెంటనే తామంతా ఇండ్లలోకి వచ్చామని గ్రామస్తులు తెలిపారు. దీంతో విషయం తెలుసుకున్న అటవీశాఖ ఎఫ్‌బీవో ఆలం ప్రభాకర్ గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పులి సంచరించిన ప్రాంతాల్లో పగ్ మార్క్‌లను(పులి అడుగు గుర్తులు) గుర్తిం చేందుకు వెళ్లగా అక్కడ ఎలాంటి పగ్ మార్కులు లేవని ఆయన తెలిపారు. గత సంవత్సరం ఇదే స మయంలో బాబా సాగర్ అర్కగూడ ప్రాజెక్టు సమీపంలో నీటిని తాగేందుకు పులి వచ్చిం దని, ఇప్పుడైతే ఎక్కడ కూడా అలాంటి గుర్తులు ఏమీ లేవని రైతులు, కూలీలు భయపడాల్సిన అవసరం లేదని ఆయ న చెప్పారు. అనవసరంగా ఇలా పులులు సంచరిస్తున్నట్లు పుకార్లు లేపకూడదన్నారు. అలాంటిది ఏమైనా కనిపించినట్లయితే తమకు తెలియజేయాలని ఆయన ప్రజలకు సూచించారు.

మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలి

వాంకిడి,జనవరి 4 : మండలంలోని భిరిడి గ్రామంలో నడి వీధిలో ఉన్న పెద్ద మురుగు కాలువకు దారి లేకపోవడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు,గ్రామ ప్రజలకు వెళ్లడానికి ఇబ్బం దిగా ఉందని (డీవైఎఫ్ఐ)నాయకుడు దుర్గం మనోహర్ అన్నారు. గురువారం పాఠశాలకు వెళ్లే దారిలో ఉన్న చెత్తను వెంటనే తొలగించి,డ్రైనేజీ ఏర్పాటు చేయాలని భిరిడి కార్యద ర్శికి వినతిపత్రం అందజేశారు. పెద్ద మురికికాలువలో ఉన్న చెత్తను తొలగించి, మురికి కాలువకు వంతెన నిర్మాణం చేపట్టా లని కోరా రు. కార్యక్రమంలో (డీవైఎఫ్ఐ) నాయకులు జాడి దిలీప్, చు నారకార్ శ్యాంరావు, పెంటు, జీవన్ పాల్గొన్నారు.

చింతలమానేపల్లిలో వైద్య శిబిరం

చింతలమానేపల్లి, జనవరి 4 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం రవీంద్రనగర్-1,బాబాపూర్, గంగాపూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామంలోని 30 సంవత్సరాలు పైబడిన 50 మంది గ్రామస్తులకు బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించి అం దులో 30 మందికి మాత్రలు అందజేసినట్లు తెలిపారు. ప్రతి నెలా మందులు పీహెచ్‌సీ నుంచి అందిస్తామన్నారు. అదే విధంగా 16 జనరల్ ఓపీ చూసినట్లు పేర్కొన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్య క్రమంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య, హెల్త్ సూ పర్ వైజర్, ఇందిరాగాంధీ, కార్యదర్శి ఆసీఫ్ అలీ, వైద్య సిబ్బంది ఉన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగించుకోవాలి

- అదనపు కలెక్టర్ వేణు
- కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ



గోలేటి గ్రామపంచాయతీలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వేణు

రెబ్బెన, జనవరి 4: ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ వేణు అన్నారు. మండలంలోని గోలేటి, రెబ్బెన, రాజారం, కొమురవెల్లి గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడంతో పాటు అన్ని గ్రామపంచాయతీల్లో గురువారం ఆరు గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ సమీర్, డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీవో అంజాద్‌పాషా, ఏవో మంజుల, ఏఈ ఇమ్రాన్, ఎపీఎం రాజ్‌కుమార్, ఎపీవో బుచ్చన్న, సబ్ ఇంజినీర్ శిరీష, సర్పంచ్‌లు పాటు సుమలత, బొమ్మినేని అహల్యాదేవి, కోఆప్షన్‌మెంబర్ జొరోద్దీన్ పలువురు పాల్గొన్నారు.

• అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు చేపడుతుందని జిల్లా డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు స్పష్టం చేశారు. మండలంలోని గోలేటిలో ఆరు గ్యారెంటీ పథకాల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సంగెం ప్రకాశ్‌రావు, భిక్కునాయక్, లావుడ్య రమేశ్, మోడెం సుదర్శన్‌గౌడ్, దుర్గం రవీందర్, కేసరి కిషన్‌గౌడ్, దుర్గం దేవాజీ, సురేందర్‌రాజు, దుర్గం తిరుపతి,వామన్, కసూరి రవి, బాలునాయక్ పలువురు ఉన్నారు.

• కెరమెరి మండలంలో..

కెరమెరి, జనవరి 4 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మహేందర్ అన్నారు. గురు వారం మండలంలోని పార్డ, మెట్టపీప్రీ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి యజమాని ఫొటోతో పాటు రేషన్,ఆధార్‌కార్డుల జిరాక్స్‌తోపాటు కావాల్సిన సంక్షేమ పథకాలను ఎంపిక చేస్తూ దరఖాస్తు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భీంరావ్, కుడ్మెత విజయ, ఏవో గోపికాంత్, ఏపీవో మల్లయ్య, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

• రేషన్ కార్డు లేకున్నా దరఖాస్తు చేసుకోవచ్చు

వాంకిడి,జనవరి 4: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలకు రేషన్‌కార్డు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తహసీల్దార్ రహీమొద్దీన్ సూచించారు. గురువారం మండలంలోని సరాండి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సరాండి సర్పంచ్ దుర్గం కమలాకర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భం గా స్థానిక సర్పంచ్ కమలాకర్ మాట్లాడుతూ, ప్రతి కుటుం బం ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే రేషన్‌కార్డు దరఖాస్తు చేసుకునేవారు తెల్లకాగితంపై దరఖాస్తులను అందజేయాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

• కొనసాగుతున్న ప్రజాపాలన

బెజ్జూర్, జనవరి 4 : మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. మండలకేంద్రంలో స్థానిక సర్పంచ్ అన్సార్ హుస్సే న్, స్థానిక ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాల్లో కార్యదర్శు లు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

• కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

పెంచికల్‌పేట్, జనవరి 4 : మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నట్లు కొండపల్లి సెక్రటరీ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా ప్రజలకు అసౌకర్యం కలుగకుండా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

• సిర్పూర్(టీ)లో..

సిర్పూర్(టీ), జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 5 గ్యారంటీల ప్రజాపాలన కార్యక్రమంలో గురువారం మండలకేంద్రానికి చెందిన అనాథ పిల్లలు ధరఖాస్తు చేసుకున్నారు. సిర్పూర్(టీ) మండలకేంద్రానికి చెందిన మహమ్మద్ యూసఫ్, ఆసియాబేగం దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నాడు. తల్లి ఆసియా బేగం గత ఏడేళ్ల క్రితం పాముకాటుతో మృతి చెందింది. తండ్రి మహమ్మద్ యుసఫ్ 2 ఏండ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. పెద్ద కూతురు మహిన్ నిదా ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం చదువుతోంది. రెండో కూతురు నూరి బేగం ప్రభుత్వ పాఠశాలలలో 9వ తరగతి చదువుతున్నది. కుమారుడు మహమ్మద్ ముస్తాఫా మదర్సాలో చదువుతున్నాడు. దీంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆ పిల్లలు దరఖాస్తు చేసుకున్నారు. తమకు ఉండేందుకు ఇళ్లు కేటాయించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌కు దరఖాస్తు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

మెట్టపిప్రీలో మాట్లాడుతున్న ఎంపీడీవో మహేందర్

వాంకిడిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు, సర్పంచ్ కమలాకర్

సిర్పూర్(టీ): తహసీల్దార్‌కు దరఖాస్తు అందజేస్తున్న అనాథ పిల్లలు

సికిల్ సెల్‌పై అవగాహన

కోలాంగూడలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో తుకారాం బట్

సిర్పూర్(టీ), జనవరి 4 : మండలంలోని వేంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామం కోలాంగూడలో గురువారం చింతకుంట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సికిల్ సెల్ వ్యాధిపై వైద్యులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోలాంగూడ గ్రామస్తులకు సికిల్ సెల్ వ్యాధిపై డీఎంహెచ్‌వో తుకారాం బట్ అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పీవీటీజీల అభివృద్ధి కోసం తీసుకోచ్చిన పీఎం జన్‌మన్ పథకం గురించి వివరించారు. కార్యక్రమంలో వైద్యురాలు నవత, హెచ్‌ఈవో శ్యామల్, సిబ్బంది సునిత, పద్మావతి, లలిత, హెచ్ఏ నర్సయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ

అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను పంపిణీ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అసిఫాబాద్, జనవరి4 : అయోధ్యలో ఈ నెల 22న శ్రీ సీతారాముల ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గురువారం కోదండ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో జనకపూర్‌లో సాంప్రదాయబద్ధంగా ఇంటింటికి పంపిణీ చేస్తూ రామ మందిరం ప్రారంభోత్సవానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. అక్షింతల యొక్క విశిష్టతను వాడుకునే విధానాన్ని ఆలయ అర్చకుడు వినాయ క భక్తులకు తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలోని ఆయా కాలనీలకు సంబంధించిన సభ్యులు శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు డేగల సత్యనారాయణ, కమిటీ సభ్యులు కొండ శంకరయ్య, పసుపునూరి తిరుపతి, శ్రీహరి, లక్ష్మి పాల్గొన్నారు.

• పెంచికల్‌పేట్ మండలంలో

పెంచికల్‌పేట్,జనవరి 4 : మండలంలోని బొంబాయిగూడలో శ్రీ హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఇం టింటా అయోధ్య పూజిత అక్షింతలను పంపిణీ చేశారు. ముందుగా అక్షింతలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సంకీర్తనలు చేస్తూ మంగళ హారతులతో అక్షింతలను అం దజేశారు. ఇక్కడ పొట్టి మహేశ్, మల్లయ్య, గోపాల్, శివకుమార్, శేఖర్, నాగపురి గంగా రం, శంకరయ్య,కమలాకర్, అంకన్న, పెంటయ్య , మహిళలు యువకులు పాల్గొన్నారు.

• లింగాపూర్ మండలంలో..

లింగాపూర్, డిసెంబర్ 4 : మండలంలోని మామూడ్‌పల్లీ గ్రామపంచాయతీలోని వంజారిగూడలో గురువారం భక్తులు అయో ధ్యలోని శ్రీరామ మందిరం అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు భక్తులతో పాటు గ్రామస్థులు వంజారిగూడ నుంచి కాలినడకన మండల కేంద్రానికి వచ్చి శ్రీ రామ కీర్తనలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 15 వరకు అక్షింతలు శ్రీరాముని చిత్రపటాలు అందజేస్తమన్నారు. 22న అయోధ్య రామ మందిరం ప్రారంభానికి భక్తులందరూ పెద్ద సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి నాతురాం, పాండురంగ్, శ్రీకాంత్, విరన్, వినోద్ మహారాజ్‌లు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కాగజ్‌నగర్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఈవో ఉదయ్‌బాబు

కాగజ్‌నగర్, డిసెంబర్ 4: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇన్‌చార్జి డీఈవో ఉదయ్ బాబు అన్నారు. పట్టణంలోని సర్‌సిల్క్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సుస్థిర జీవన విధానం అనే అంశంపై కార్యాశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడి భావి తరానికి కాలుష్య రహిత వాతావరణం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. జాతీయ హరిత దళ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని, కాలుష్యాన్ని తగ్గించాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్, అధికారులు మేజర్ శివకుమార్, మండల నోడల్ అధికారి దేవాజీ, కాంప్రెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రెబ్బెన, జనవరి 4: బ్యాంకు పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గోలేటి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విశ్వప్రసాద్ స్పష్టం చేశారు. మండలంలోని గోలేటి గ్రామంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి పథకాల గురించి ఆటపాటలతో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో ఉన్న వివిధ రకాల పథకాలు, స్కీంలు, ఇన్సురెన్స్ పథకాలు, వివిధ రకాల రుణాల గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఫీల్డ్ ఆఫీసర్ సలుగు శ్రావణ్, క్యాషియర్ సురేశ్, సిబ్బంది ఇమ్రా న్, జనార్దన్, ఐకేపీ సిబ్బంది రవి, కృష్ణ ,పలువురు ఉన్నారు.

డ్రమ్‌సీడర్‌తో అధిక లాభాలు

ఎల్లూరులో డ్రమ్‌సీడర్ యంత్రంతో వరి విత్తనాలు విత్తుతున్న రైతు తులసీరాం

పెంచికల్‌పేట్,జనవరి 4: మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన ఆత్రం తులసీరాం కూలీల కొరత, వరివేత కూలీల ధరలు తట్టుకోలేక యాసంగి పంట తన సొంత భూమి 5.5 ఎకరాల్లో వరి విత్తనాల విత్తే మిషన్ ద్వారా గురువారం వరి విత్త నాలను విత్తుతున్నారు. కూలీలతో ఒక ఎకరాకు నాటు వేయడానికి రూ.5000 చొప్పున మొత్తం రూ.27,500 అవుతాయి. కానీ ఈ యంత్రం ద్వారా మూడు రోజుల్లో ఇద్దరు కూలీలతో రూ. 500ల చొప్పున 3 వేల రూ పాయల ఖర్చుతో విత్తనాలు వేసుకో వచ్చని రైతు తెలిపారు. అంతేకాకుండా ఒక ఎకరాకు నాటు వేయడంతో పోల్చుకుంటే 5 క్వింటాళ్ల పం ట దిగుబడి ఎక్కువగా వస్తుందని తెలిపారు. ముందు పొలంలో రోట్‌వేటర్ చేసుకొని నీటిని రెండు రోజులుగా కట్టుకొని ఆ తర్వాత పొలం దన్ను చేసుకోవాలన్నారు. విత్తనాలు వేసే ఒకరోజు ముందు మరోసారి దన్ను చేసుకొని విత్తనాలను విత్తుకోవాలని సూచించారు. విత్తనాలు ఒక ఎకరాకు సన్న రకం 6 కేజీలు, దొడ్డు రకం 10 కేజీలు ఉపయోగించాలని మొలకెత్తిన దశలో గడ్డి మందులు, ఎరువులు సమయానికి వేసుకుంటే మంచి దిగుబడి ఉంటుందని వర్షా కాలంలో పంట కూడా ఈ యంత్రం ద్వారానే పంట సాగు చేశానని తెలిపారు. రైతులు ఈ యంత్రం ద్వారా వ్యవసాయం సాగు చేసుకుంటే అధిక దిగుబడి వచ్చి ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

CHANGE OF NAME

★I, MOHAMMAD MISBHAUDDIN, S/O. MOHAMMAD KHAJA AZEEMUDDIN. (Old name) R/o. H.No. 1-91. Sub-station road, Rebbena. Komurambheem Asifabad District., I have Changed my name as MD MISBAUDDIN S/O AZEEMUDDIN KHAJA (New Name).
NTK-317325

CHANGE OF NAME

★I, CHENNA SRINIVAS RAO, S/O. CHENNA MONDAIAH. (Old name) R/o. H.No. 1-304/1, Hanuman Basthi, Rebbena. Komurambheem Asifabad District., I have Changed my name as CHENNA SRINIVAS S/O MONDAIAH (New Name).
NTK-317327

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల సమాచారం...
GST 5% వర్తించును
సంప్రదించండి: 91827 77676, తత్సమానం: 91827 77679
బస్తీ: 91827 77671, 91827 77677

గిరిజనుల అభివృద్ధికి కృషి

- కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్, జనవరి 4 : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి జన్‌మన్ పథకం ద్వారా పీటీజీ గిరిజనుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణులతో కలిసి తహసీల్దార్లు, వైద్య ఆరోగ్యశాఖ, బ్యాంకింగ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద ఆదివాసీ పీటీజీ తెగల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రధానమంత్రి జన్‌మన్ పథకం విజయవంతం కోసం సంబంధిత 10 శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి పీటీజీ కుటుంబంలో అందరికీ ఆధార్‌కార్డులు, పక్కా ఇండ్లు, ప్రతి ఇంటికి నల్లా, విద్యుత్ కనెక్షన్లు, ప్రతి గిరిజన గ్రామానికి రహదారి సౌకర్యం, విద్యా శిక్షణకు వసతి గృహాలతో పాటు సుదూర మారుమూల ప్రాంతాలకు సంచార వైద్య సదుపాయం, అందరికీ పోషకాహారం ఇతర అన్ని సౌకర్యాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనులకు ఉన్నత జీవన సౌకర్యం, ప్రతి గ్రామానికి ఫోను సౌకర్యం కల్పించాలని, మల్టీపర్పస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. భారత గిరిజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన్‌మన్ పథకం నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కదం సురేశ్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

• జన్ మన్ కోసం ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి

ప్రధానమంత్రి జన్ మన్ కొరకు అర్హులైన లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. గురువారం మం డలంలోని చిర్రకుంటలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకునే అర్హులైన లబ్ధిదారులు అందరూ ఆధార్‌కార్డులో తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. ఇందుకు ఆధార్ నమోదు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్: చిర్రకుంటలో రికార్డును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

సిర్పూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

కౌటాల: రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెలే హరీశ్‌బాబు

కౌటాల, జనవరి 4 : సిర్పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిర్పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులను ప్రతి కుటుంబం అప్పగించాలని, అధికారులు ప్రజలకు ఇబ్బందులు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తులను ఆయన స్వీకరించి అధికారులకు అందజేశారు. కల్యాణ లక్ష్మి చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని మినీ స్టేడియం ఏర్పాటు చేసిన శ్రీ నరేంద్ర మహారాజ్ పాదుక దర్శన కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆయన వెంట మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్, తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి, ఎంపీడీవో నస్రుల్లఖాన్, ఎంఏవో రాజేశ్, బీజేపీ జిల్లా కార్యదర్శి రా జేందర్‌గౌడ్, మండలాధ్యక్షుడు వానుపటేల్ నాయకులు ఉన్నారు.

• దహెగాంలో..

దహెగాం,జనవరి 4: మండల కేందలోని రైతువేదికలో గురువారం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు లబ్ధిదా రులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 108 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం కొంచవెల్లిలోపజాపాలన గ్రామసభలో పాల్గొని అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంబగౌని సులోచన, వైస్ ఎం పీపీ చౌదరి సురేశ్, తహసీల్దార్ దామెర కల్పన, ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కొండ్ర తిరుపతిగౌడ్, వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, గౌరె రాకేశ్, సర్పంచ్‌లు బండ కృష్ణమూర్తి, వశాక మురారి,రత్నం మధుకర్, ఎల్కరి సం జీవ్, లగ్గం దామోదర్, సందికట్ల రమేశ్, కారు రాజన్న, జిలేల్ల వెంకటేశ్, అనూష్, రౌతు భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

నిలిచిన ధరణి సేవలు

వాంకిడి, జనవరి 4 : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ధరణి వెబ్‌సైట్ సేవలు రెండు రోజుల నుంచి నిలిచిపోయాయి. భూముల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలనుకునే వారికి సైట్ ఓపెన్ కావడంలేదు. తహసీల్ కా ర్యాలయంలో ఓ రిజిస్ట్రేషన్‌కు స్లాట్ బుక్‌కాగా, ఓటీపీ నంబర్ రాకపోవడంతో వాయిదా పడింది. ప్రజాపాలన అనంతరం ప్రభు త్వం ధరణి స్థానంలో మార్పులు చేర్పులతో భూమాత వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తారని ప్రజలు చర్చించుకున్నట్లు సమాచారం.

సదరం క్యాంపులను సద్వినియోగించుకోవాలి

ఆసిఫాబాద్/చింతలమానేపల్లి /పెంచికల్‌పేట్, జనవరి4 : దివ్యాంగుల కోసం ఏర్పాటు చేస్తున్న సదరం క్యాంపులను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో సురేందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న మూగ, చెవిటి, 18న కంటి చూపు, 23న మానసిక వైకల్యం, 30న ఎముకలకు సంబం ధించిన వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ముందుగా దివ్యాంగులు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రంల